Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
28-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక:46

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా వేసిన కోర్టు

### వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

హైదరాబాద్,డిసెంబర్27(ఆర్ఎన్ఎ): నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది.

3లో



2లో

## నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారు

మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం

సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం

# మన్మోహన్‌కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం

రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన

మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు

ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం

కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు.



2లో





# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

## ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము

## ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్దాంజలి

మన్మోహన్‌కు రేవంత్ నివాళి

పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి

కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి

వారంపాటు దేశంలో సంతాపదినాలు

అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు.

2లో



మిగతా 2లో

## 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

హైకోర్టులో విచారణ..31కి వాయిదా

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే

# న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం



సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

అమరావతి, (క్రైమ్ మిర్రర్): కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు.

మిగతా 2లో


## వైసిపికి మరో నేత రాజీనామా

రాజకీయాల నుంచి తప్పకున్న మాజీ ఐఎఎస్ ఇంతియాజ్



కర్నూలు, (క్రైమ్ మిర్రర్): ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూ వస్తున్నాయి..

మిగతా 2లో





## తిరుమలలో తెలంగాణ పట్ల నిర్లక్ష్యం

మంత్రుల సిఫార్సుల బేఖాతర్

అప్పట్లో పొరపాటున శ్రీశైలం కోల్పోయాం

మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

9లో



# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

## రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళన

## ర్యాలీలు, ధర్నాలతో నిరసన ధ్వని

కూటమి ప్రభుత్వం హామిని మరచిందని విమర్శలు

సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లపై రోజా రుసరుస

అమరావతి, (క్రైమ్ మిర్రర్): విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు.. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యుతు ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు.

# 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయెుద్దు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి.

## తిరుమలలో తెలంగాణ పట్ల నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

**శ్రీశైలం, (క్రైమ్ మిర్రర్):** తిరుమలలో తెలంగాణ భక్తులు జరుగుతున్న అసౌకర్యం, అవమానాలపైతెలంగాణ మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పట్లో తమ దురదృష్టం వల్ల శ్రీశైలాన్ని కోల్పోయి ఆంధ్రాకు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు.తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తోందని , టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని మంత్రి కోరారు.

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ˉ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ౯÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ౯÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)



ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరపున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకున్నారు.ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్ అంతిమసంస్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తదితర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగంలో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీకరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూరదృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీ పేర్కొంది. నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని పేర్కొంది.

## వైసిపికి మరో నేత రాజీనామా

ఇప్పటికే సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు.. ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది పార్టీని వీడారు.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. అయితే, తాజాగా వైసీపీ మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ వైసీపీకి రాజీనామా చేశారు.. అలాగే మొత్తం రాజకీయాలకే గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించారు.. గత ఎన్నికల్లో కర్నూల్ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఇంతియాజ్.. ఓటమి పాలయ్యారు.. అయితే, ఇప్పుడు ఇంతియాజ్ రాజీనామా లేఖ విడుదల చేశారు.. రాజకీయాలకు గుడ్ బై చెప్పాలని నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.. కొన్ని నెలల క్రితం ప్రజాసేవే ధ్యేయంగా, ముఖ్యంగా కర్నూలు నగరంలో ఉన్న పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఐఏఎస్ సర్వీస్ నుండి వీఆర్ఎస్ తీసుకొని రాజకీయాల్లోకి రావడం జరిగింది. కర్నూలు నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం, ఎన్నికల ఫలితాలు మీ అందరికీ తెలిసిందే.. గత కొంత కాలంగా బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులతో చర్చించ ఒక నిర్ణయానికి రావడం జరిగింది.. అదేమిటంటే.. రాజకీయ రంగం నుడి దూరంగా జరగటం.. రాజకీయాలకు దూరం అవుతున్నాను..

## మన్మోహన్‌కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

(మొదటి పేజీ తరువాయి)



వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది.÷ూష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.



# నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

### వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం

### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.

## కేటీఆర్ మధ్యంతర బెయిల్ పొడిగింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరింది. కేటీఆర్‌ను అరెస్టు చేయెుద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయెుద్దని వారం రోజుల క్రితం హైకోర్టు ఏసీబీని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబాలకు ఎస్పీ పరామర్శ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతలు బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య ఇళ్లను జిల్లా ఎస్పీ శబరీష్ శుక్రవారం సందర్శించారు. తాడ్వాయి మండలం కాల్వపల్లిలో బడే చొక్కారావు ఇంటికి వెళ్లి.. తల్లి బతుకమ్మకు నిత్యావసరాలు అందించారు. గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంలో సాంబయ్య ఇంటికి కూడా వెళ్లారు ఎస్పీ. సాంబయ్య భార్య సుజాతకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య అడవి వీడి జనంలోకి రావాలని ఎస్పీ శబరీష్ పేర్కొన్నారు. చొక్కారావు, సాంబయ్యపై ఉన్న రివార్డులతో పాటు ఇండ్ల మంజూరుకు ములుగు ఎస్పీ హామీ ఇచ్చారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

### రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు

# మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

## రాష్ట్ర సాధనలో మన్మోహన్ సానుకూల అడుగులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మంచి మనసున్న నాయకుడుగా పేరున్న మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అదే విధానాన్ని పాటించారు. ఎప్పటి నుంచో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణలో జరుగుతున్న బలిదానాలు, ఉద్యమాలను చూసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సానుకూలంగా వ్యవహరించారు. జరిగిన ఆరవై ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి మన్మోహనుడి ప్రభుత్వంలోనే ముగింపు లభించింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ డిసెంబర్ 9 ప్రకటన వెలువడింది. 1971లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాటతప్పిన కాంగ్రెస్ తప్పును 2014లో సరిదిద్ది, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. తన ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా అత్యంత వ్యూహాత్మకంగా తెలంగాణ బిల్లును ఉభయసభల్లో గట్టెక్కించారు. తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆంధ్ర నేతలు, ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీమానా చేస్తామని బెదిరించారు. అయినప్పటికీ మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. పార్లమెంటులో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే అన్నారు. ఇక అధికారం కోల్పోయాక కూడా విభజన సమస్యల పరిష్కారానికి మన్మోహన్ డిమాండ్ చేశారు. విభజన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ఇక, దశాబ్దాల పాటు తెలంగాణపై కొనసాగిన అణచివేత, ఆర్థిక దోపిడీ, సామాజిక, సాంస్కృతిక వివక్ష తెలిసిన అతికొద్ది మంది జాతీయ నాయకుల్లో మన్మోహన్‌సింగ్ ముందు వరుసలో ఉంటారు. తెలంగాణ ఆకాంక్షలను, రాష్ట్రం ఆవిర్భవించకపోతే జరిగే అనర్థాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పూసగుచ్చినట్టు వివరిస్తే అర్థం చేసుకున్న మనసున్న పాలకుడు మన్మోహన్ సింగ్. త్రిమూర్తుల కూర్పు.. డిసెంబర్ 9 ప్రకటనతెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న చేసిన ప్రకటనను త్రిమూర్తుల కూర్పుగా చెప్పుంటారు. ప్రకటన చేసింది నాటి హోంమంత్రి చిదంబరమే అయినా.. కేసీఆర్‌కు, మన్మోహన్ సింగ్‌కు మధ్య వారధిగా జయశంకర్ సార్ ఉన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతు కూడగట్టడంలో కేసీఆర్‌కు మన్మోహన్ సింగ్ సూచనలు చేశారు.

## మద్యం మత్తులో బైక్ ప్రమాదం

### ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల మృతి

హైదరాబాద్,డిసెంబర్27(ఆర్ఎన్ఎ): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందారు. ఈ ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోరబండకు చెందిన ఆకాన్ష్, రఘుబాబు అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్ వెళ్తుండగా.. మాదాపూర్ 100 ఫీట్ రోడ్‌లోని పర్వత్ నగర్ చౌరస్తా సమీపంలో బుల్లెట్ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలిలోనే ఒకరు మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందినట్టు మాదాపూర్ పోలీసులు తెలిపారు. బైక్ నడిపిన యువకుడు మద్యం మత్తులో ఉన్నాడని, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## ఫలించిన తెలంగాణ నేతల ఒత్తిడి

### సిఫార్స్ లేఖలు ఆమోదస్తామన్న టిటిటి

### వారంలో రెండురోజులు మాత్రమేనంటూ మెలిక



**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే ప్రశ్నపై టీటీడీ ఈవో శ్యామల రావు గతంలో స్పందించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తే.. చెల్లుబాటు కావని స్పష్టమైంది. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పలు ఘటనలు వరుసగా వెలుగులోకి వచ్చాయి.దీంతో తాజాగా టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని పునఃపరిశీలించింది. మిత్ర, సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదనుకుంది. బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు వారానికి రెండు సార్లు అనుమతిస్తారు.

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

### బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

## మన్మోహన్‌తో విడదీయరాని బంధం

### ఆనాటి జ్ఞపకాలు గుర్తు చేసుకున్న నేతలు



**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** ఓరుగల్లుతో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు అనుబంధం ఉంది. వరంగల్ ఆర్ఈసీలో 1992లో జరిగిన కాకతీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి నాడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి హోదాలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ హాజరయ్యారు. కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ జయశంకర్ సారథ్యంలో జరిగిన వేడుకల్లో ఆయన చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మామునూరుకు రాగా అక్కడి నుంచి ఆర్ఈసీకి చేరుకున్నారు. నాడు రాష్ట్ర మంత్రులుగా పొన్నాల లక్ష్మయ్య, మాదాడి నర్సింహారెడ్డి, జగన్నాయక్, పీవీ రంగారావు, వరంగల్, హనుమకొండ పార్లమెంటు సభ్యులుగా ఆర్.సురేందర్‌రెడ్డి, కమాలుద్దీన్ అహ్మద్, కేయూ పాలక మండలి సభ్యుడిగా డాక్టర్ బండా ప్రకాశ్ బృందం మన్మోహన్‌సింగ్‌తో వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేదికపైనే ప్రపంచ ధ్వని అనుకరణ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు గౌరవ డాక్టరేట్ అందించారు. తొలిసారిగా ఎంపీగా గెలిచిన తర్వాత తనకు కేంద్రసహాయ మంత్రి రావడంలో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ పాత్ర ఎంతో ఉందని ఎంపి పోరిక బలరామ్ అన్నారు. గిరిజన సామాజిక వర్గం నుంచి ఎన్నికైన తనను మన్మోహన్‌సింగ్ ఎంతో ప్రోత్సహించేవారు. విద్య, వైద్యంతో పాటు పేదలకు ఉపయోగపడే ఏ పని కావాలన్నా తనను అడుగు ఇస్తానంటూ వెన్నుతట్టి ప్రోత్సహించిన ఆయన మృతి చెందారనే విషయం తెలిసి తండ్రిని కోల్పోయినంత బాధగా ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన సహకారంతోనే తాడ్వాయి-పస్రా అటవీ రహదారి విస్తరణతోపాటు పలు అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేసుకున్నారు. భారత మాజీప్రధాని మన్మోహన్‌సింగ్‌తో తనకు విడదీయరాని అనుబంధం ఉందని రాష్ట్ర మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సంతాపాన్ని ప్రకటించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ పనిచేసిన సమయంలో తాను అనేకసార్లు కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఏపీలో తాను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిగా బాబ్లీ ప్రాజెక్టు, నాగర్జునసాగర్ అంశంలో మన్మోహన్‌సింగ్‌ను కలిసి మాట్లాడానని చెప్పారు. మన్మోహన్‌సింగ్ మరణం తీరని లోటని పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

ఎడిటోరియల్

4 శనివారం 28-12-2024

## ఎడిటోరియల్



# మౌనమే మన్మోహన్ సమాధానం

### విమర్శలకు..పనితనంతో జవాబు

### చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి


రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఎ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు. ఓరకంగా చెప్పాంటే పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పనిచేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో. అయితే పదవిలో ఉన్నంతకాలం ఆ విమర్శలపై మౌనంగానే ఉన్న ఆయన ఒక పుస్తకం రూపంలో వాటికి కౌంటర్ ఇచ్చారు. 2018లో 'ఛేంజింగ్ ఇండియా'పుస్తకాన్ని విడుదల చేశారు. ఆర్థికవేత్త స్థాయి నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన తన ప్రయాణాన్ని ఆ పుస్తకంలో వివరించారు. దాని విడుదల సందర్భంగా మన్మోహన్ సింగ్ మాట్లాడారు. 'నేనో మౌన ప్రధానినంటూ ప్రజలు కొందరు నన్ను పిలుస్తుండేవారు. ఈ పుస్తకం వారికి సమాధానం ఇస్తుంది. మీడియా ముందు మాట్లాడటానికి భయపడే ప్రధానిని కాను. నేను తరచూ ప్రెస్‌తో మాట్లాడుతుంటాను. విదేశీ పర్యటనను పూర్తిచేసుకొని తిరిగొచ్చేప్పుడల్లా మీడియా సమావేశంలో పాల్గొనేవాడిని. వాటన్నింటి గురించి పుస్తకంలో వివరించాను' అని ఆ సందర్భంలో విమర్శకులకు తనదైన రీతిలో బదులిచ్చారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం నిన్న రాత్రి మరణించారు. న్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన ఆర్థికవేత్త, సంస్కరణలవాది మన్మోహన్‌సింగ్ మృతి దేశంలో విషాదం నింపింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆయన మరణవార్త తెలిసిన వెంటనే అందరూ టీవీలకు అతుక్కుపోయారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు దేశ ప్రధానిగా పీవీ పనిచేసిన ప్పుడు ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రతిభను గుర్తించి ఆర్థికశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు. అలా మన పీవీకి గురువుకు తగ్గ శిష్యుడిగా మన్మోహన్‌సింగ్ పేరు తెచ్చుకున్నారు. మాటలు లేవు.. మాట్లాడేది లేదు.. చేయాల్సిన పనులు చేసుకుంటూ వెళ్లే మౌనమునులుగా వీరు దేశ సేవలో తరించారు. జీవితాంతం వివాద రహితుడిగా మన్మోహన్ మౌనంగానే సమాధానం ఇచ్చేవారు. తనపై విమర్శలను పెద్దగా పట్టించుకోకుండా తనపని తనంతో జవాబు ఇచ్చేవారు.అందరికంటే ఈ చరిత్రే నాపై దయ చూపుతుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్లక్రితం అన్న మాటలివి. ఇప్పుడు అవి నిజమని నిరూపించి వెళ్లిపోయారని అన్నారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. మన్మోహన్ సింగ్ మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రధానిగా చివరి మీడియా సమావేశంలో ఆయన అన్న మాటలను గుర్తుచేసుకున్నారు. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా' అని 2014లో మన్మోహన్ సింగ్ అన్నారు. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆ మాటలు నిజమని ఇప్పటికే నిరూపించారని శశిథరూర్ రాసుకొచ్చారు. 2014 జనవరి 3న నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ మీడియా విలేకరి ఒకరు ఆయనను ఓ ప్రశ్న అడిగారు.

# పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !



పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే.. పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి-మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

# మన్మోహన్‌తో విడదీయరాని బంధం



ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపనీరజీని ఃూతినిణర) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది.

# మన్మోన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు

### సమాచారహక్కు చట్టం...ఉపాధి హామీ

### విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం

మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గ్టటెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశు పత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకు న్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

# ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లా అభివృద్ధి శూన్యం....

## సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

### జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు........

### జిల్లాను ఎండబెట్టి పక్క జిల్లాకు నీళ్లు తీసుకు వెళ్ళటం సరైనది కాదు......

### ఐదు పంచాయతీలు కలపడంతో పాటు కరకట్ట పునర్మానం చేపట్టాలి....

### అమరవీరుల త్యాగ స్ఫూర్తితో జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు.....




**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎం జిల్లా మూడో మహాసభ తీర్మానం చేసిందని జిల్లా సమగ్రబ్ధికోసం ప్రణాళిక బద్ధంగా ఉద్యమించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి భద్రాచలం పర్యటనకు వచ్చిన మచ్చ వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలపై పాత్రికేయులతో మచ్చ మాట్లాడారు.

**ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం.....!**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పేరుతో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి ఉపయోగ మాత్రం శూన్యంగా ఉందని సంవత్సరకాల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా జిల్లా పరిస్థితి తయారైందని మచ్చ ఆరోపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలలో హడావుడి తప్ప అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని భద్రాచల అభివృద్ధికి ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని అన్నారు. అసంపూర్తిగా పూర్తయిన డబుల్ బెడ్ రూములు నత్త నడకన సాగుతున్న ఇందిరమ్మ సర్వే అందరికీ అందని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మాటే కనపడటం లేదని అన్నారు.

**జిల్లాను ఎండబెట్టి పక్క జిల్లాకు నీళ్లు తరలించడం సరైనది కాదు.....!**

స్థానికంగా ఉన్న నీటి వనరులని సద్వినియోగం చేసుకొని జిల్లాని సస్యశ్యామలం చేయాల్సిన పాలకులు ఈ ప్రాంతాన్ని ఎండబెట్టి మన నీటిని పక్క జిల్లాలకు తరలించటం సరైనది కాదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులు నష్టపోతే ఆ నీళ్లను వేరే జిల్లాకు తరలించి చప్పట్లు కొట్టుకోవటం జిల్లా ప్రజలను మోసం చేయటమేనని స్పష్టం చేశారు. ఇక్కడ లభించే సహజ వనరులతో మొదటి ప్రాధాన్యత ఈ జిల్లాకి దక్కాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

**రామాలయ అభివృద్ధితోపాటు కరకట్టను పునర్మించాలి...**

పర్యాటక కేంద్రంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆ అభివృద్ధితో నిర్వాసితులౌ తున్న స్థానికులకు నష్టపరిహారాన్ని అందించి ప్రత్యాన్మాయ ఏర్పాట్లను చూపించాలి. అదేవిధంగా రామాలయ అభివృద్ధితో పాటు కరకట్ట ఎత్తు పొడవు పెంచడంతో పాటు రిటర్నింగ్ వాల్ నిర్మించి ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని కాపాడాలనీ. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను తెలంగాణలో తీసుకొస్తామని పార్లమెంట్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని ఐదు పంచాయతీలను తిరిగి తీసుకొచ్చేందుకు అన్ని పక్షాలను కలుపుకొని ప్రభుత్వ పెద్దలు ఉద్యమానికి ముందుకు రావాలని అన్నారు.

**అమరవీరుల త్యాగస్ఫూర్తితో జిల్లా కార్యదర్శి బాధ్యతలు**

ఉద్యమాలలో ఏ స్థాయికి ఎదిగిన భద్రాచలం బిడ్డగానే గర్విస్తానని,ఈ ప్రాంత అమరవీరుల త్యాగస్ఫూర్తితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాధితులను స్వీకరించాను. అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను విస్తృతం చేసి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాఅని. 400 మంది ప్రతినిధులు పాల్గొన్న జిల్లా మూడో మహాసభలో కార్యదర్శి తోపాటు నూతన కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొని బృహత్రా బాధ్యతను మాపై మహాసభ పెట్టిందన్న విషయాన్ని మర్చిపోకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు ఈ పత్రికల సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మరో జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పాల్గొన్నారు.



# సంకేపల్లి లో ఆగిన చెత్త సేకరణ

## పట్టించుకోని సెక్రటరీ నరహరి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం సంకేపల్లి లో గత వారం, పది రోజుల నుంచి చెత్త సేకరణ ఆగిపోయింది. చెత్త సేకరణ నిలిచిపోవడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఇంటి ముందర చెత్త పుట్టగా ఏర్పడడంతో చెత్తను ఎక్కడ వేయాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు చెత్త వల్ల రోగాలు వస్తాయి అని భయాందోళనకు గురి అవుతున్నారు దీనిపై సిబ్బందిని వివరణ అడగక ట్రాక్టర్ చెడిపోయింది అని బాగు చేయడానికి సెక్రటరీ కానీ, అధికారులు కానీ ఎలాంటి చొరవ చూపడం లేదు అని, ఊరి సమస్య గమనించి మాజీ ఎంపిటిసి మేఘన సంజీవరెడ్డి ట్రాక్టర్ ని బాగు చేశారు అని అన్నారు. అయితే ట్రాక్టర్ గ్రామపంచాయతీ వద్ద నిలపడం తో చుట్టుపక్కవారు చెత్తని ఏం చేయాలో తెలియక నిలుచున్న డాక్టర్ లో చెత్త వేసి వెళ్లారు. దానివల్ల చుట్టుపక్కల వారికి దుర్గంధం వస్తుంది అని ఈగలు,దోమలు ఇంట్లోకి వస్తున్నాయి అని చుట్టుపక్కల వారు వాపోతున్నారు.

# మద్దెలమ్మ గుడికి టెంట్ హౌస్ సామాన్లు అందించిన దాతకి ఘన సన్మానం....

- సప్తగిరి టెంట్ హౌస్ పులిపాటి ధనంజయ ను సన్మానించిన దేవాలయ కమిటీ...
- దేవాలయ అభివృద్ధిలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉంది
- సప్తగిరి టెంట్ హౌస్ పులిపాటి ధనంజి



**దేవరకొండ టౌన్ డిసెంబర్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి..:** దేవరకొండ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్ లో ఉన్న మద్దెలమ్మ దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక టెంట్ హౌస్ యజమాని పులిపాటి ధనంజయ వార్షికోత్సవం కార్యక్రమమునకు కావాల్సిన టెంట్ హౌస్ సామాన్లను దేవాలయ అభివృద్ధి కోసం ఉచితంగా పంపిణీ చేశారు దేవాలయ కమిటీ సభ్యులు సప్తగిరి టెంట్ హౌస్ ధనంజయను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ. దేవాలయ అభివృద్ధిలో తాను సైతం భాగస్వామ్యం అవుతున్నానని అందుకోసం దేవాలయ కమిటీ సభ్యులు తనను గౌరవించి సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్ యాదవ్ నేతాల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించిన అరూరు కాంగ్రెస్ నాయకులు

**భువనగిరి, డిసెంబర్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల అరూరు గ్రామంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల విచారం వ్యక్తపరిచి వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.జిల్లా కిసాన్ సేల్ నాయకులు బండారు నరసింహారెడ్డి,మచ్చగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్, డైరెక్టర్ ఆవుల స్వామి, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాట్లాడుతూ దేశం గొప్ప మేధావిని రాజ్యనీతియుని కోల్పోయిందని ఇది దేశానికి చాలా బాధాకరం 10 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా ఇలాంటి మచ్చలేకుంట పరిపాలించిన మహా నేత అని అన్నారు. ఇంకా పనికి ఆహార పథకం సమాచార హక్కు చట్టం మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలోనే చట్టాలు చేపట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, వేముల కొండ మాజీ సర్పంచ్ ఎలగందుల కృష్ణమూర్తి,సుంకి ఆనంద్,ఆవుల అంజయ్య, ఎర్ర ఎంకయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్టల సుధాకర్, బత్తిని వెంకటేశం,వెలిమినేటి సంతోష్,మీసాల మత్స్యగిరి, పోలేపాక నరసింహ, కొయ్యగురి మధు, నల్ల రామచంద్రం,బోగారం ఎల్లయ్య, సుంక్షాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.






# ఇంట్లోని చెత్తను వేరు చేసి అందించాలి

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంట్లోని చెత్తను వేరు వేరుగా చేసి చెత్త సేకరణ కార్మికులకు అందించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లోని భవానినగర్ కాలనీ, 17వ డివిజన్‌లోని భాగ్యనగర కాలనీ, 18వ డివిజన్‌లోని వెంకటేశ్వర కాలనీలలో డోర్ టూ డోర్ చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు వెంకటేష్, జగన్, సురేష్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మర్రిచెట్టు సర్కిల్లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘనంగా నివాళులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** పేదల సంక్షేమానికి అహర్నిశలు పాటుపడిన నేత భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అని మణికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌లు అన్నారు. మన్మోహన్‌సింగ్ మృతి పట్ల వారు శుక్రవారం మణికొండ మర్రిచెట్టు చౌరస్తాలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకోని కోనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మినారాయణ, పురుషోత్తం, యాలాల నరేష్, అహ్మద్‌షా, బుద్దోల్ శ్రీరాములు, ముత్యాలు, మల్లేష్, ప్రధాన కార్యదర్శి అఖిల్, మైనార్టీ అధ్యక్షులు హాజీ, పృధ్వీ, రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ మెంబర్స్ లక్ష్మి శ్రీ, ఏర్పుల కుమార్, ప్రభావతి, సావిత్రి, శ్రీనివాస్‌చారి, జగన్ తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి తీరని లోటు

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం పట్ల బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఒక ఆర్థికవేత్తగా, ఒక అధ్యాపకుడిగా, రిజర్వ్ బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కోనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి న్యాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్‌సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటి సభ్యులు తలారి ప్రేమ్‌కుమార్, సురేష్‌గౌడ్, అంకం శ్రీనివాస్ నేత,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేధిస్తున్నాడనే కోపంతోనే హత్య..

**భర్తను హత్య చేసిన భార్య, ఆమె అక్క.**

**నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు.**




**గండిపేట్(క్రైం మిర్రర్):** గుర్తు తెలియని వ్యక్త హత్య కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు చేధించారు. ఈ కేసులో భార్య, అమె అక్కను అదుపులోకి తీసుకోని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం దుర్గానగర్ చౌరస్తా నుంచి ఆరాంఘర్ చౌరస్తా వైపు వెళ్లే రోడ్డులో హ్యాపీ వైన్స్ ఎదురుగా ఉన్న నీరు లేని డ్రై నేజీ కాలువలో ఒక గుర్తు తెలియని మతదేహం పడి ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా ఒక సంచిలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం కుల్లిపోయి ఉందని, దాని చూస్తే అందజా నాలుగు రోజుల క్రితం ఎక్కోడో హత్య చేసి ఇక్కడకు తీసుకువచ్చి పడేసినట్లు గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి మతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ఈ నెల 21వ తేదీన తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఇద్దరు మహిళలు మతదేహంతో ఉన్న సంచిని పడేసినట్లు తెలిసిందన్నారు. బిహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ ముంతాజ్ ఆలం(40), రౌషన్ ఖాతున్(35) భార్యభర్తలు. బతుకుదెరువు కోసం ఉడ్డెంగడ్డకు వచ్చి ఉంటున్నారు. ముంతాజ్ ఆలం ఉడ్డెంగడ్డ చికెన్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన ముంతాజ్ ఆలం తరచు భార్యతో గోడపడుతూ కోడుతున్నాడు. కుటుంబాన్ని సైతం పట్టించుకోకపోవడంతో విషయాన్ని ఆమె అక్క రవినబిబికి తెలిపింది. ఈ నెల 20వ తేదీన మద్యం మత్తులో వచ్చిన ముంతాజ్ ఆలం నిద్రకు ఉపక్రమించాడు. ఈ సమయంలో రౌషన్ ఖాతున్, రవినబిబిలు బట్ట, నవారు త్రాడుతో అతని గొంతుకు బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపేశారు. ఎవరికి అనుమానం రాకుండా నవారు త్రాడుతో కాళ్లు చేతులు కట్టి ఒక సంచిలో కుక్కి 21వ తేదీన తెల్లవారుజామున లక్ష్మిగూడ చౌరస్తా వద్దకు రోడ్‌పైకి వచ్చి ఒక గుర్తు తెలియని ప్యాసింజర్ ఆటో ఎక్కి దుర్గానగర్ చౌరస్తా నుంచి ఆరాంఘర్ వైపు వెళ్లే దారిలోని డ్రై నేజీ కావులో శవాన్ని ఉన్న సంచిని పడేసి వెళ్లిపోయారన్నారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## దేశాభివృద్ధికి అలుపెరగని శ్రమను అందించిన నేత మన్మోహన్‌సింగ్

**తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** భారతదేశాభివృద్ధి కోసం అలుపెరుగని శ్రమను అందించిన మహానేత భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ కోట వేణు కుమార్ గౌడ్, కౌన్సిలర్లు ఉషారాణి, దుర్గేష్ యాదవ్,వినోద్‌కుమార్, కుమ్మరి శేఖర్, రామ్, ప్రభు, మన్నే నరేందర్, బుడాల అరుణ్‌కుమార్, మాజీ సర్పంచ్ హరికృష్ణా, నవీన్, పాపిరెడ్డి, శ్రీనివాస్, నవీన్, దేవేందర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో మానవ హక్కుల చైతన్యం తీసుకొస్తా




**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** ఎవరో ఒకరిద్దరు ప్రశ్నించడంతో ఆగకుండా సమాజంలో మానవ హక్కులపై చైతన్యం తెస్తానని లోకసమస్త హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శి కావలి నారాయణ ముదిరాజ్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన కావలి నారాయణ లోకసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, చైర్మన్ నర్సింహ్ములు ఆయనకు నియమాక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కావలి నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో భాధ్యత అప్పగించినందుకు సంస్థ వ్యవస్థాపకుడు, చైర్మన్ నర్సింహ్ములు, సంస్థ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముమ్ముందు సంస్థ అధ్వర్యంలో మానవహక్కుల గురించి మరిన్ని అవగహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు నా వంతు కృ షి చేస్తానని నారాయణ పేర్కొన్నారు. మానవ హక్కులకు భంగం కలిగితే వెంటనే సంస్థ ద్వారా స్పందించి తగిన న్యాయం చేయడమే లక్ష్యంగా అడుగులేస్తానన్నారు.

## అభివృద్ధి పనుల్లో లోపాలు లేకుండా నిర్వహించాలి

**స్థానిక కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించి ప్రజలకు నాలుగు కాలాల పాటు అందుబాటులో ఉండేలా చూడాలని స్థానిక కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని ధాత్రి కాలనీలో సెకండ్ లేయర్ సీసీ రోడ్డు వర్క్ పనులను ఆయన పరశీలించారు. ఫస్ట్ లేయర్ ఫోర్ ఇంచెస్ సెకండ్ లేయర్‌లో 8 ఇంచెస్ మొత్తం ఒక ఫీట్ రోడ్డు వేయడం జరిగిందన్నారు. ఈ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తు ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు వేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



## ఏరోస్పేస్, రక్షణ రంగాలలో సాంకేతిక పురోగతిలో కృత్రిమ మేధస్సు పాత్ర అనే అంశంపై రెండు రోజుల సదస్సు ప్రారంభం

**గండిపేట్(క్రైం మిర్రర్):** కృత్రిమ మేధస్సు (ఏఐ) వేగవంతమైన పరిణామం ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలను పునర్నిర్మిస్తుందని ఏరోస్పేస్, రక్షణ రంగాలు ఈ పరివర్తనలో ముందంజలో ఉన్నాయని మహాత్మాగాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖైరతాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ రాష్ట్ర కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన ఏరోస్పేస్, రక్షణ రంగాలలో సాంకేతిక పురోగతిలో కృత్రిమ మేధస్సు పాత్ర అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రోజు ఖైరతాబాద్లో జరిగిన సెమినార్ ప్రాంరభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడం నుంచి భద్రతా చర్యలను బలోపేతం చేయడం వరకు ఏఐ అపూర్వమైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఎస్ఎస్ఆర్సిఐ హైదరాబాద్ డైరెక్టర్ జనరల్, రక్షణ రంగ విశిష్ట శాస్త్రవేత్త యూ. రాజబాబు, డాక్టర్ ఎం. రామ్ మనోహర్ బాబు, డాక్టర్ వై. శ్రీనివాసరావులు వర్ధమాన ఇంజనర్లకు కృత్రిమ మేధస్సు రంగంలో దిశనిర్దేశం చేశారు. రెండవ రోజు గండిపేట ఎంజీఐటీ కళాశాలలో జరిగే ముగింపు కార్యక్రమానిని డిఎల్ఆర్ఎల్ సైంటిస్ట్, ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఏ.కె.సింగ్ ముఖ్యఅతిధిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఎస్.పి.సింగ్, చైర్మన్ డాక్టర్ జి. వెంకటసుబ్బయ్య, సెక్రటరీ డాక్టర్ కె. సీతారాంబాబు, డాక్టర్ నిర్మలదేవి, పలు కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.








## ఆర్థిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ లేని లోటు పూడ్చలేనిది

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎన్.ధనంజయ్‌ఆరాంఘర్ చౌరస్తాలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఆర్థిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ లేని లోటు పూడ్చలేనిదని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎన్.ధనంజయ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేఆర్ ఆరాంఘర్ చౌరస్తాలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి%-%బ్లాక్ అధ్యక్షులు మహమ్మద్ ఖాలిక్, సులేమాన్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, బొల్లా వెంకటేష్, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, ఉపేందర్, శ్రీనివాస్, గోపి, రాము, గోల్కొండ యాదయ్య, నర్సింహ్మాయాదవ్, బస శ్రీనివాస్ నేత, ఓంప్రకాష్, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, విగ్నేష్, గోపికృష్ణ, హరిందర్‌సింగ్, సహదేవ్, నహీం, రాంబాబు, గట్టయ్య, మధుబాబు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘనమైన నివాలర్పించిన మండల నాయకులు



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో శుక్ర వారం నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి (రాజు), మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్ యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ పానగంటి వెంకటయ్య గౌడ్, నాంపల్లి హనుమంతు, ఏదుల రాములు, ఈద శేఖర్, సంగెం గణేష్, చిలువేరు బిక్షం గాదేపాక రాజు పన్నాల మల్లయ్య పంగ కొండయ్య జాల ముత్యాలు, పల్లె రామలింగం, యాదయ్య, కొండ్రెడ్డి వెంకటయ్య, కామిశెట్టి యాదయ్య, పెరమళ్ళ ముత్యాలు, కోరి జయరాం, కిష్టయ్య, చత్రపతి తది తర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## తడకమల్లలో వైద్య సేవలకు విశేష స్పందన

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్:** మిర్యాలగూడ మండలం తడకమల్ల గ్రామంలో కుసుమ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అపోలో రీచ్ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, పరీక్షల అనంతరం డాక్టర్లు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం అవసరమైన మందులను ఉచితంగా అందించారు. క్యాంప్ నిర్వహణలో జిల్లా నగేష్, క్యాంప్ ఇన్‌చార్జ్ హరీష్ రెడ్డి, రవి, పారామెడిక్ జటంగి సైదులు, డాక్టర్లు మల్లికార్జున్, నవీన్, కరుణాకర్, మహేష్, అలాగే నర్సింగ్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తమ ఆరోగ్య సమస్యలకు తగిన వైద్య సేవలు అందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని కోరారు.





# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## దేశ పరిపాలనలో వన్నెతెచ్చిన నాయకుడు మన్మోహన్ సింగ్

## దౌల్తాబాద్ లో క్యాండిల్ తో సంతాపం తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

హాత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధీ డిసెంబర్ 27 : భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ హకీమ్ మాట్లాడుతూ భారతదేశంలో అందరు మెచ్చిన నాయకుడిగా ప్రపంచంలోనే గొప్ప ఆర్థికవేత్తగా ప్రపంచం మేచ్చిన నాయకుడిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ నిలిచారని ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఆయన నూతన ఆర్థిక విధానాలను పగటిబందిగా అమలు చేసి ఆర్థిక లోటును తీర్చిన నాయకుడు అతను అని పేర్కొన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో పేదల ఆకలి తీర్చడానికి ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు ఆకలిని తీర్చారాయన, ఆయన మరణం కాంగ్రెస్ పార్టీని, దేశ ప్రజలను బాధలోకి నెట్టేసిన పరిస్థితి కనిపిస్తుందని ఆయన తెలిపారు. అందుకే ఆ నాయకునికి కాంగ్రెస్ పార్టీ హత్నూర మండలం తరపున ఘన నివాళి అర్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిస్టన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు సుజాత సత్యం, మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రదానకార్యదర్శి మండల వరిగుంతమ్ కృష్ణ,, మండల అద్యక్షుడు కర్రే కృష్ణ,, మనిధీప్ మరియు భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకుడు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## మాజీ ప్రధానికి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మహేశ్వరం ప్రతినిధి( క్రైమ్ మిర్రర్ ):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాలలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులర్పించిన రావిర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు.మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని పది సంవత్సరాలుగా ఎన్నో సేవలు దేశానికి అందించారని కొనియాడారు, నిరుపేదలకు పనికి ఆహార పథకాన్ని తీసుకువచ్చి పేదల ఆకలి తీర్చారన్నారు ప్రస్తుతం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా మన్మోహన్ సింగ్ సలహాలు తీసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు, ఇలాంటి నాయకుడు మనలో లేకపోవడం చాలా బాధాకరమని ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిర్యాల లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుణమోని బాలరాజ్, కోట గల రాజ్ కుమార్, లింగం శ్రీనివాస్ ముదిరాజ్, తోడేటి గోవర్ధన్ రెడ్డి, కోట గళ్ళ రంజిత్ కుమార్, ఆకుల రమేష్ ముదిరాజ్, గోదాసు శేఖర్ ముదిరాజ్, గోదాసు నరసింహ ముదిరాజ్, నక్క గోపాల్ గౌడ్, నక్క చందు గౌడ్,తూళ్ళ ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# భారీగా బ్యాంకింగ్ మోసాలు..

## ప్రథమార్ధంలో 18,461 కేసులు

## రూ. 21,367 కోట్ల విలువ

## ఎనిమిది రెట్లు అప్

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో బ్యాంకింగ్ మోసాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దాదాపు రూ. 21,367 కోట్ల విలువ చేసే మొత్తానికి సంబంధించి 18,461 కేసులు నమోదయ్యాయి. విలువపరంగా చూస్తే మోసాల పరిమాణం ఏకంగా ఎనిమిది రెట్లు పెరిగింది. దేశీయంగా బ్యాంకింగ్ తీరుతెన్నుల గురించి రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. ఇందులో 2023%–%24 ఆర్థిక సంవత్సరం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రథమార్ధం వరకు ధోరణులను పొందుపర్చారు. దీని ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్%–%సెప్టెంబర్ మధ్య కాలంలో రూ. 21,367 కోట్ల మొత్తానికి సంబంధించి 18,461 కేసులు నమోదయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో రూ. 2,623 కోట్లకు సంబంధించి 14,480 కేసులు వచ్చాయి. వ్యాపారాలకు రిస్కులు మొదలుకుని కస్టమర్ల నమ్మకం దెబ్బతినడం వరకు ఈ మోసాల వల్ల వివిధ సవాళ్లు ఉంటున్నాయని నివేదిక పేర్కొంది. ఆర్థిక స్థిరత్వంపై వీటి ప్రభావం గణనీయంగా ఉంటుందని వివరించింది.


**నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలు..**

- దశాబ్దకాలంలోనే అత్యంత తక్కువగా 2023%–%24లో ఫ్రాడ్ కేసులు వచ్చాయి. సగటు విలువ 16 ఏళ్ల కనిష్ట స్థాయిలో నమోదైంది. ఇక ఇంటర్నెట్, కార్డ్ ఫ్రాడ్‌ల విషయానికొస్తే.. విలువపరంగా చూస్తే 44.7 శాతంగా ఉండగా, కేసులపరంగా చూసినప్పుడు 85.3 శాతంగా ఉంది.
- 2023%–%24లో మొత్తం ఫ్రాడ్ కేసుల్లో ప్రైవేట్ రంగ బ్యాంకుల వాటా 67.1 శాతంగా ఉంది. అయితే, విలువపరంగా చూస్తే మాత్రం ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటా అత్యధికంగా నమోదైంది. విదేశీ బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు మినహా అన్ని నియంత్రిత సంస్థలపై విధించిన పెనాల్టీలు రెట్టింపై రూ. 86.1 కోట్లకు చేరాయి. సహకార బ్యాంకులపై జరిమానాల పరిమాణం తగ్గింది.
- బ్యాంకుల లాభదాయకత వరుసగా ఆరో ఏడాది 2023%–%24లోనూ మెరుగుపడింది. స్థూల మొండిబాకీలు 13 ఏళ్ల కనిష్టమైన 2.7 శాతానికి తగ్గాయి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల నికర లాభం గత ఆర్థిక సంవత్సరం 32.8 శాతం పెరిగి రూ. 3,59,603 కోట్లకు చేరింది.

**ఏఐ వినియోగంపై ప్రత్యేక కమిటీ**

ఆర్థిక రంగంలో బాధ్యతాయుతంగా, నైతికంగా కృత్రిమ మేధను (ఏఐ) వినియోగించుకునేందుకు విధానాల రూపకల్పన కోసం రిజర్వ్ బ్యాంక్ ఎనిమిది సభ్యులతో ప్రత్యేక కమిటీని ప్రకటించింది. దీనికి ఐఐటీ బాంబే ప్రొఫెసర్ పుష్పక్ భట్టాచార్య సారథ్యం వహిస్తారు. తొలి సమావేశం అనంతరం ఆరు నెలల వ్యవధిలో కమిటీ తన నివేదికను సమర్పిస్తుందని ఆర్‌బీఐ పేర్కొంది.

# ఫోన్ మారితే ఉబర్ ఛార్జ్ మారుతోంది - ఫోటోలు వైరల్




ఉబర్, ఓలా వంటి క్యాబ్ సర్వీసులు అందుబాటులోకి వచ్చిన తరువాత.. ఎక్కడికెళ్లాలన్నా వెహికల్ బుక్ చేసుకుని గమ్యాన్ని చేరుకుంటున్నాము. అయితే క్యాబ్ లేదా ఆటో ఛార్జీలు మాత్రం మనం బుక్ చేసుకోవడానికి ఉపయోగించే మొబైల్ ఫోన్లను బట్టి మారుతూ ఉంటాయి. ఇది వినడానికి కొంత ఆశ్చర్యంగా ఉన్నా.. ఇది నిజం. దీనికి సంబంధించిన ఒక ట్వీట్, ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోను గమనిస్తే.. రెండు వేరువేరు మొబైల్ ఫోన్‌లలో రెండు వేర్వేరు ధరలను చూడవచ్చు. నిజానికి పికప్ పాయింట్, డ్రాపింగ్ పాయింట్ రెండూ ఒకటే. చేరుకోవడానికి పట్టే సమయం కూడా ఒకటే. కానీ ఆండ్రాయిడ్ ఫోన్‌లో బుక్ చేస్తే.. ఉబెర్ ఆటో రైడ్‌కు రూ.290.79 చూపించింది. యాపిల్ ఐఫోన్‌లో అదే రైడ్‌కు రూ.342.47 చూపించింది.దీనికి సంబంధించిన ఫోటోలు షేర్ చేస్తూ.. నా కుమార్తె ఆండ్రాయిడ్ ఫోన్‌లో కంటే.. నా యాపిల్ ఐఫోన్‌లో రైడ్ ధర ఎక్కువగా చూపిస్తోందని 'సుధీర్' అనే ఎక్స్ (%ఙఫ్వతీ%) యూజర్ పేర్కొన్నాడు. బుక్ చేసుకునే టైమ్, దూరం, డిమాండ్ వంటి వాటిని బట్టి ధరలలో మార్పు ఉంటుంది. కానీ బుక్ చేసుకునే మొబైల్ ఫోన్‌ను బట్టి ఛార్జీలు ఉండవని ఉబర్ వెల్లడించింది.

# వర్టెక్స్ గ్లోబల్ సర్వీసెస్‌లో 4000 ఉద్యోగాలు..



న్యూఢిల్లీ: అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఐటీ సపోర్ట్, సర్వీసుల సంస్థ వర్టెక్స్ గ్లోబల్ సర్వీసెస్ తాజాగా భారత్‌లో గణనీయంగా నియామకాలు చేపట్టనుంది. కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వచ్చే 3%–%5 ఏళ్లలో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 4,000 మంది పైగా లాంగ్వేజ్ నిపుణులను నియమించుకోనున్నట్లు సంస్థ వెల్లడించింది.చిన్న నగరాల్లో ఉద్యోగాల లభ్యతకు సంబంధించిన సవాళ్లను యువత అధిగమించడంలో తోడ్పాటు అందించే దిశగా రిక్రూట్‌మెంట్ తలపెట్టినట్లుగా కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో గగన్ ఆరోరా తెలిపారు. ఇంగ్లీష్, ఫ్రెంచ్, కొరియన్ తదితర అంతర్జాతీయ భాషలతో పాటు కన్నడ, బెంగాలీ, గుజరాతీ తదితర ప్రాంతీయ భాషల్లోనూ సర్వీసులను అందిస్తున్నట్లు వివరించారు.వెర్టెక్స్ గ్లోబల్ సర్వీసెస్ భారత్‌తో పాటు యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, నైజీరియా, నేపాల్, ఫిలిప్పీన్స్, యూఏఈలలో కార్యకలాపాలను కలిగి ఉంది. బిజినెస్ వర్టికల్స్‌లో వెర్టెక్స్ గ్లోబల్ సర్వీసెస్, వెర్టెక్స్ నెక్ట్స్, ఐఎల్‌సీ సొల్యూషన్స్, వెర్టెక్స్ లెర్నింగ్, వెర్టెక్స్ టెక్నాలజీస్ ఉన్నాయి.

# పాలనలోనూ కృత్రిమ మేధస్సు!




**21 ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగానికి ఉన్న అవకాశాలపై మదింపు**

**ఐటీ శాఖ పరిధిలోని 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కారు**

**అంతర్జాతీయంగా పాలన రంగంలో ఏఐ వినియోగం తీరుపై అధ్యయనం**

**ప్రభుత్వ విభాగాల అవసరాలకు సరిపోయే రీతిలో ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన**

**పాలనలో ఏఐ వినియోగంపై ఉద్యోగులకు అవగాహన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు**

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్%–% ఏఐ)ను మేళవించి ప్రజలకు త్వరితగతిన, సమర్థవంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సమాచార సాంకేతిక (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ శాఖలు వెనుకంజలో ఉన్నాయనే విమర్శల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.వివిధ ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగానికి ఉన్న అవకాశాలపై కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంతో కూడిన అప్లికేషన్లు (యాప్‌లు) ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ బాధ్యతను ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు అప్పగించింది. సాంకేతికత వినియోగం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన విధానాల రూపకల్పనలో పేరొందిన 'జేపీఏఎల్'(జమీల్ పావర్టీ యాక్షన్ లాబ్) రాష్ట్ర పాలనలో ఏఐ వినియోగం విషయంలో ప్రభుత్వంతో జట్టుకట్టింది. ఇటీవల 21 ప్రభుత్వ శాఖలకు చెందిన 'ఏఐ నోడల్ ఆఫీసర్ల'తో వర్క్‌షాప్ నిర్వహించింది. ఆయా ప్రభుత్వ విభాగాల పరిధిలోని సంక్లిష్ట అంశాలకు ఏఐ ద్వారా ఏ తరహాలో పరిష్కారాలు సాధ్యమనే కోణంలో లోతుగా మదింపు చేశారు. అంతర్జాతీయంగా పాలన, ప్రజాసేవలో ఏఐ ప్రభావం, వినియోగం, వివిధ దేశాలు, రాష్ట్రాలు ఏఐని వినియోగిస్తున్న తీరుపై ఈ వర్క్‌షాప్‌లో నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

**ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా..**

వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలకు తగిన ఏఐ ఆధారిత యాప్‌లు, ఏ ప్రభుత్వ విభాగానికి ఏ తరహా యాప్‌లు అవసరమనే కోణంలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కసరత్తు చేస్తోంది.



# నిలబడి తడబడ్డ భారత్

## తొలి ఇన్నింగ్స్‌లో 164/5

## స్మిత్ భారీ శతకం

## ఆసీస్ 474 ఆలౌట్

**టీమిండియా చక్కటి అవకాశాన్ని చేజేతులా చెడగొట్టుకుంది. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఒక దశలో 153/2తో పటిష్ట స్థితిలో నిలిచిన భారత్ 6 పరుగుల వ్యవధిలో 3 వికెట్లు కోల్పోయింది. రెండో రోజును 164/5 వద్ద ముగించి ఫాలోఆన్ ఎదుర్కొనే ప్రమాదంలో పడింది. ఒక్క అనవసర రనౌట్ భారత ఇన్నింగ్స్ గతినే మార్చేసింది.**



మెల్‌బోర్న్ : భారత్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో రెండో రోజూ ఆతిథ్య జట్టుదే పైచేయి. స్టీవ్ స్మిత్ (197 బంతుల్లో 140, 13 ఫోర్లు, 3 సిక్సర్లు) భారీ శతకానికి తోడు కెప్టెన్ పాట్ కమిన్స్ (49) మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌లో కంగారూలు 474 పరుగుల భారీ స్కోరు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 46 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. యశస్వీ జైస్వాల్ (118 బంతుల్లో 82, 11 ఫోర్లు, 1 సిక్స్), విరాట్ కోహ్లీ (86 బంతుల్లో 36, 4 ఫోర్లు) రెండో వికెట్‌కు శతక భాగస్వామ్యంతో కుదురుకున్నట్టే కనిపించినా చివర్లో అనవసర తప్పిదాలతో వికెట్లు చేజార్చుకోవడంతో భారత్ మళ్లీ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 310 పరుగులు వెనుకబడి ఉంది. రిషభ్ పంత్ (6 నాటౌట్), రవీంద్ర జడేజా (4 నాటౌట్) క్రీజులో ఉండగా నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ మాత్రమే బ్యాటింగ్ చేయగల సమర్థులు. ఈ నేపథ్యంలో రోహిత్ సేన ఏ మేరకు ఆసీస్ ఆధిక్యాన్ని తగ్గిస్తుందనేది ఆసక్తికరం.

### నిలబడ్డా.. తడబడ్డారు!

రెండో రోజు లంచ్ తర్వాత కొద్దిసేపటికే ఆసీస్‌ను ఆలౌట్ చేసిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చీ రాగానే షాక్ తగిలింది. గత రెండు మ్యాచ్‌లలో మిడిలార్డర్‌లో వచ్చి విఫలమైన సారథి రోహిత్ శర్మ (3).. మెల్‌బోర్న్‌లో ఓపెనింగ్ చేసినా అతడి బ్యాటింగ్‌లో మార్పు రాలేదు. కమిన్స్ వేసిన రెండో ఓవర్లో ఆఖరి బంతిని పుల్‌షాట్ ఆడబోయిన హిట్‌మ్యాన్ మిడాన్ వద్ద బొలాండ్‌కు క్యాచ్ ఇచ్చాడు. కానీ వన్‌డౌన్‌లో వచ్చిన కేఎల్ రాహుల్ (42 బంతుల్లో 24, 3 ఫోర్లు).. జైస్వాల్‌తో కలిసి ఆసీస్ బౌలర్లను అడ్డుకున్నాడు. క్రీజులో కుదురుకుంటున్న రాహుల్.. సరిగ్గా టీ విరామానికి ముందు కమిన్స్ వేసిన 15వ ఓవర్లో ఆఖరి బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన కోహ్లీకి జతకలిసిన జైస్వాల్.. ఆసీస్ పేస్ త్రయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. కోహ్లీ కూడా ఆరంభంలో ఆఫ్‌స్టంప్ ఆవల పడ్డ బంతులను వెంటాడటం మానుకుని డిఫెన్స్‌కు ప్రాధాన్యమిచ్చాడు. ఆసీస్ బౌలర్లు పదే పదే అటువైపుగా బంతులేసినా ఏకాగ్రత కోల్పోలేదు. స్టార్క్ వేసిన 29వ ఓవర్లో 4, 3తో 81 బంతుల్లో జైస్వాల్ అర్ధసెంచరీ పూర్తయింది. క్రమంగా క్రీజులో పాతుకుపోయిన కోహ్లీ కూడా స్ట్రైక్ రొటేట్ చేస్తూ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. రెండో వికెట్‌కు శతక భాగస్వామ్యం (102) పూర్తిచేసుకుని సాఫీగా సాగుతున్న ఈ జోడీ సమన్వయ లోపంతో వికెట్లను కోల్పోయింది. చివరి సెషన్‌లో మరో అరగంట అయితే ఆట ముగుస్తుందనగా బొలాండ్ 41వ ఓవర్లో చివరి బంతికి జైస్వాల్ రనౌట్ అయ్యాడు. అతడే వేసిన మరుసటి ఓవర్లో కోహ్లీ.. మళ్లీ ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని ఆడబోయి కీపర్ కేరీకి క్యాచ్ ఇచ్చాడు. ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు.

### స్మిత్ సూపర్ సెంచరీ

అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 311/6తో రెండో రోజు ఆట ఆరంభించిన ఆస్ట్రేలియా.. తొలి రోజు దూకుడునే కొనసాగించింది. 68 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఆడిన స్మిత్.. కమిన్స్ అండగా రెచ్చిపోయాడు. బుమ్రా బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో 90లలోకి వచ్చిన అతడు.. నితీశ్ రెడ్డి ఓవర్లో ఫోర్ కొట్టి తన టెస్టు కెరీర్‌లో 34వ శతకాన్ని పూర్తిచేశాడు. మెల్‌బోర్న్‌లో అతడికి ఇది ఐదో టెస్టు శతకం. సెంచరీ తర్వాత స్మిత్.. టీ20 మోడ్‌లోకి మారాడు. అర్ధ సెంచరీకి ఒక్క పరుగు దూరంలో కమిన్స్ నిష్క్రమించినా స్మిత్ జోరు తగ్గలేదు. తొలి సెషన్‌లో ఆసీస్ 27 ఓవర్లలోనే 5.29 సగటుతో 143 పరుగులు రాబట్టింది. అయితే లంచ్ తర్వాత మొదటి ఓవర్లోనే జడేజా.. మిచెల్ స్టార్క్ (15)ను ఔట్ చేశాడు. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడబోయిన స్మిత్.. దురదృష్టవశాత్తూ బౌల్డ్ అయ్యాడు.

**సంక్షిప్త స్కోర్లు**

**ఆస్ట్రేలియా:** 474 ఆలౌట్ (స్మిత్ 140, లబూషేన్ 72, బుమ్రా 4/99, జడేజా 3/78)బీ 46 ఓవర్లలో 164/5 (జైస్వాల్ 82, కోహ్లీ 36, బొలాండ్ 2/24, కమిన్స్ 2/57)



## హర్యానాతో పాట్నా అమీతుమీ

### ప్రో కబడ్డీ లీగ్

**పూణె :** ప్రో కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో హర్యానా స్టీలర్స్, పాట్నా పైరేట్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. శుక్రవారం పూణెలోని శ్రీ శివ్ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్‌లలో హర్యానా, పాట్నా తమ ప్రత్యర్థులను మట్టికరిపించి ఫైనల్‌కు చేరాయి. ఈ టోర్నీ ఆసాంతం రాణిస్తూ టేబుల్ టాపర్‌గా ఉన్న హర్యానా.. తొలి సెమీస్‌లో 28-25తో యూపీ యోధాస్‌ను ఓడించింది. హర్యానా నుంచి శివమ్ (7 పాయింట్లు), వినయ్ (6), రాహుల్ (5) రాణించారు. యూపీ యోధాస్ రైడర్ గగన్ గౌడ 10 పాయింట్లతో పోరాడినా ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. ఇక రెండో సెమీస్‌లో పాట్నా 32-28తో దబాంగ్ ఢిల్లీని చిత్తు చేసింది ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో గెలుపు కోసం ఇరు జట్లూ చెమటోడ్చాయి. పాట్నా రైడర్ దేవాంక్ (8), అయాన్ (8) ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఢిల్లీ కెప్టెన్ అషు మాలిక్ (9) పోరాటం వృథా అయింది. హర్యానా, పాట్నా మధ్య ఆదివారం ఫైనల్ పోరు జరుగనుంది.

## భారత్ 3-0

### మూడో వన్డేలోనూ ఘనవిజయం

### దీప్తి శర్మకు ఆరు వికెట్లు




వడోదర : సొంతగడ్డపై వెస్టిండీస్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌ను భారత మహిళల క్రికెట్ జట్టు 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. గురువారం వడోదరలో జరిగిన మూడో వన్డేలో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. సీనియర్ స్పిన్నర్ దీప్తి శర్మ (6/31, 39 నాటౌట్) ఆల్‌రౌండ్ షో తో పర్యాటక విండీస్‌కు వైట్‌వాష్ తప్పలేదు. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్.. 38.5 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌట్ అయింది. హెన్రీ (61), క్యాంప్‌బెల్లె (46) మినహా మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరు చేయడానికే తంటాలు పడ్డారు. ఆరంభంలో రేణుకా సింగ్ ఠాకూర్ (4/29) పదునైన పేస్‌తో చతికిలపడ్డ విండీస్‌ను ఆ తర్వాత దీప్తి కోలుకోనీయకుండా చేసిం ది. అనంతరం ఛేదనను భారత్ 28.2 ఓవర్లలో పూర్తిచేసింది. దీప్తితో పాటు సారథి హర్మన్‌ప్రీత్ (32), రోడ్రిగ్స్ (29), రిచా (23 నాటౌట్) రాణించారు. దీప్తికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', రేణుకాకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది.


GHMC GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

hmda Growing Global

TS-bPASS

MAKAM GANGADHAR NETHA

President (GHMC)

Telangana Building Planners Association

E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES

ARCHITECTS•ENGINEERS•SURVEYORS

We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును

డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,

నక్ష ప్లానింగ్ చేయబడును,

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing

భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌జీ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక రాజనీతిజ్ఞుడని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఎదిగి దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. ఆయన కుటుంబానికి, ఆత్మీయులకు, అభిమానులకు సానుభూతి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విచారం వ్యక్తం చేశారు. అతని దూరదృష్టి విధానాలు, ఆర్థిక సంస్కరణలు భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదగడానికి పునాది వేసిందని జగన్ అన్నారు. ఆయన కుటుంబ మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరమని షర్మిల అన్నారు. భారత దేశ ఆర్థికశిల్పి మరణం దేశానికి తీరని లోటని వివరించారు.



# మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి

## ఖర్గే తదితరులు శ్రద్ధాంజలి.. నేడు ఏఐసిసి కార్యాలయానికి పార్థివదేహం







**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## ముంబై ఉగ్రదాడి కుట్రదారు

### హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ మృతి

**లాహోర్, (క్రైమ్ మిర్రర్):** ముంబై ఉగ్రదాడి కుట్రదారు, లష్కరే తోయిబా (ఎల్ఈటీ) డిప్యూటీ చీఫ్ హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ శుక్రవారం పాకిస్థాన్‌లో గుండెపోటుతో మరణించారు. గత కొద్ది రోజులుగా లాహోర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ..

శుక్రవారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని జమాత్-ఉద్-దవా అధికారి ధృవీకరించారు. కాగా, 2019 మేలో మక్కీని పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. 2020లో పాకిస్తానీ ఉగ్రవాద నిరోధక కోర్టు టెర్రర్ ఫైనాన్సింగ్ కేసుల్లో అతనిని దోషిగా నిర్ధారించడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది.అలాగే, 26/11 ముంబై టెర్రర్ దాడులకు ఆర్థిక సహాయం అందించడంలో హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ మక్కీ కీలక పాత్ర పోషించారు. దీంతో 2023లో మక్కీని ప్రపంచ ఉగ్రవాదిగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించింది. దీంతో అతడి ఆస్తులను జప్తు చేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. జూడి కార్యకలాపాల ముసుగులో మిలిటెంట్ కార్యకలాపాలకు నిధుల సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు రావడంతోనే ఈ చర్యలు తీసుకుంది.

## ఆస్తికోసమే పర్లయ్య హత్య

### కేసును ఛేదించిన పశ్చిమ పోలీసులు

### వివరాలు వెల్లడించిన ఎస్పీ నయూం అస్మీ

**ఏలూరు, (క్రైమ్ మిర్రర్):** పశ్చిమ గోదావరి జిల్లాలో సంచలనం సృష్టించిన చెక్కపెట్టెలో మృతదేహం కేసు పోలీసులు ఛేదించారు. ఆస్తికోసమే పర్లయ్యను హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని ఎస్పీ నయూం అస్మీ తెలిపారు. ఈనెల 19న సమాచారం రాగానే ఉండి మండలం యండగండిలోని ఘటనాస్థలికి వెళ్లి దర్యాప్తు మొదలుపెట్టామన్నారు. ఈ కేసులో శ్రీధర్ వర్మ, అతడి రెండో భార్య రేవతి, ప్రియురాలు సుష్మ పాత్ర ఉన్నట్లు తేల్చామని చెప్పారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. 'మృతదేహం ఎలా వచ్చిందనే కోణంలో దర్యాప్తు ప్రారంభించాం. రంగరాజు కుమార్తెలు తులసి, రేవతి మధ్య గొడవలు ఉన్నాయి. రేవతికి 2016లో శ్రీధర్ వర్మతో వివాహం జరిగింది. తులసిని భర్త వదిలేయడంతో పుట్టింటికి వచ్చి ఉంటోంది. రంగరాజుకి 2.5ఎకరాల పొలం, కొంత స్థలం, బంగారం ఉన్నాయి. రంగరాజు ఆస్తి కోసం కుట్ర పన్నిన వర్మ.. తులసి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఈ కుట్రలో ఇరికించాలని చూశాడు. క్షత్రియ సేవా సమితి పేరిట తులసి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నట్లు కొన్నాళ్లు వర్మ, రేవతి నాటకమాడారు.ఈ క్రమంలో కొన్నిరకాల వస్తువులను శ్రీధర్‌వర్మ పంపారు. డిసెంబర్ 19న పర్లయ్య మృతదేహం పంపించారు. డెడ్‌బాడీతో తులసిని భయపెట్టి.. ఆస్తి జోలికి రాకుండా చేయడమే లక్ష్యంగా వర్మ ఈ పన్నాగం పన్నాడు. పర్లయ్యను పట్టించుకునే వారు లేకపోవడంతో ఆయనను చంపేశారు. సుష్మకి చెందిన పొలంలో హత్య చేశారు. తాగి ఉన్న సమయంలో నైలాన్ తాడుతో కట్టి చంపారు. పర్లయ్యకు ముందు మరో వ్యక్తిని చంపాలని వర్మ ప్లాన్ చేశాడు. చెక్కపె÷-టటె పార్సిల్‌లో మృతదేహం ఇంటికి రావడంతో తులసి తొలుత భయభ్రాంతులకు గురైనా.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం ఎక్కడి నుంచి వచ్చిందన్న కోణంలో విచారించగా అసలు నిందితుడు శ్రీధర్ వర్మ పాత్ర బయటపడింది. నిందితుడిని మచిలీపట్నం సమీపంలో అరెస్టు చేశాం. మామ ఆస్తి, అందులో తులసికి చెందాల్సిన వాటాపై కన్నేసి ఈ పథకం రచించినట్లు విచారణలో వర్మ తెలిపాడు. అతడిని ఏం చేసినా అడిగే వారు ఉండరనే తమ కుట్రలో పావుగా వాడుకుని బలిచేశారు. జూన్ నుంచి ఈ కేసుకు కుట్ర పన్నారు 100 మంది పోలీసు సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు' అని ఎస్పీ వివరించారు.

## వైకుంఠ ద్వార దర్శనాలకు మాత్రమే అనుమతి



**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** జనవరి 10 నుంచి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచనలు చేసింది. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించింది. భక్తులకు కేటాయించిన దర్శన తేదీ రోజున మాత్రమే భక్తులు తిరుమల దర్శనానికి రావాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి కోరారు. ఈ మేరకు అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేశారు.వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలలో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీ చేయనున్న 9 కేంద్రాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీ, పాలు, కాఫీ పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా పది రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు, చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ, ఎన్ఆర్ఐ, మొదలైన విశేష దర్శనాలు పది రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గోవింద మాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని, వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ విక్రయ కేంద్రంలో ప్రతి రోజూ 3.50 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచాలని అన్నారు. చలి తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా విశ్రాంతి గృహాల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వేల మంది యువ శ్రీవారి సేవకులు, స్కౌట్ అండ్ గైడ్స్ సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవాలన్నారు.

............

# విద్యుత్ రంగాన్ని దివాళా తీయించిన జగన్

### 30వేలకోట్ల భారం మోపిన మాజీ సిఎం

### ట్రూ అప్ ఛార్జీలపై ఎందుకు మాట్లడడం లేదు

### వైసిపి పాలనపై మండిపడ్డ మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్షా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ పై మంత్రి మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. జగన్ విద్యుత్ సమస్యలపై ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. 'యూనిట్ కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్‌ను 8 నుండి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి ప్రజలపైన జగన్ రెడ్డి మోయలేని భారాన్ని మోపారని ఆయన మండిపడ్డారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఎలను రద్దు చేసి, ఏపీకి 10 వేల మెగా వాట్ల పునారుత్పాదక విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశారని మంత్రి విమర్శించారు. 2022 నుండి 2024 వరకు రెండేళ్ల కాలానికి రూ. 17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీలను పెంచాలని అనాడే జగన్ సర్కార్ ఆమోదించింది. ఆ ట్రూ అప్ ఛార్జీలనే రెండేళ్ల పాటు పెంచకుండా ప్రస్తుతం డిసెంబర్ నుండి అమలు చేయాలంటూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. తాను పెంచాలని సూచించిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా తానే పోరాడం చేయడం పిచ్చి తుగ్లక్ జగన్ కు మాత్రమే చెల్లిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. వీటిగురించి సమాధానం చెప్పకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

## నాటి పాపాలు నేటికీ వెంటాడుతూనే ఉన్నాయ్ : మంత్రి బాల వీరాంజనేయ స్వామి

**ప్రకాశం, (క్రైమ్ మిర్రర్):** నాడు ముఖ్యమంత్రిగా జగన్ చేసిన పాపాలు నేటికీ రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి నేడు ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాను పెంచిన చార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సైకో చర్య. ఏపీఈఆర్సీ అనుమతించిన దాని కన్నా రూ.19 వేల కోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు ఖర్చు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యూనిట్ రూ.5 లకే వచ్చే విద్యుత్‌ను కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.14 కు కొనుగోలు చేసింది జగన్ కాదా అని నిలదీశారు. జగన్ తన అవినీతిని ప్రజలపై సర్దుబాటు ఛార్జీల రూపంలో భారం మోపేందుకు నాడే ఏపీఈఆర్సీ అనుమతి కోరింది వాస్తవం కాదా అని అడిగారు. జగన్ అవినీతి, ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. ఇవ్వన్నీ తెలిసి కూడా దొంగే దొంగ అన్నట్టు జగన్ తీరు ఉందంటూ విమర్శలు గుప్పించారు. పవర్ చార్జీలు పెంచినందుకే జగన్‌కు ప్రజలు పవర్ పీకేశారన్న విషయం జగన్ తెలుసుకోవాల్నారు.. జగన్ ఇకనైనా ప్రజలను మోసం చేయడం మానుకొని వాస్తవాలు గ్రహించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హితవుపలికారు.

జగన్‌ది తుగ్లక్ చర్యే: మంత్రి గొట్టిపాటి

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్ రెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే చార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయన్నారు.



## విద్యుత్‌పై నాలుక మడతేసిన చంద్రబాబు

### ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

### వైకాపా ఆందోళనలో విమర్శలు గుప్పించిన అంబటి

**గుంటూరు, (క్రైమ్ మిర్రర్):** మేం వస్తే..విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం...కరెంట్ సక్రమంగా ఇస్తామన్న బాబు ఇప్పుడు మాటమార్చి ప్రజలపై భారం మోపుతున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గుంటూరులో నిర్వహించిన వైసీపీ నిరసన కార్యక్రమంలో మాజీమంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'తమ్ముళ్లు మీరు మాకు ఓటు వేయండి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తగ్గించడం సంగతి దేవుడు ఎరుగు, చార్జీల మోత మోగుతుంది. వైసీపీకి 11 సీట్లు అనుకోవద్దు, సంబర పడవద్దు.. 40 శాతం ఓట్లు ఉన్నాయి అన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. సిఎంగా జగన్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని ఇచ్చిన జగన్మోహన్ రెడ్డిని కాదని, కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓట్లు వేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, ప్రజల తరఫున పోరాడితే, వైసీపీ నాయకులు పై సోషల్ మీడియా పేరుతో కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా టోల్ చార్జీలు వసూలు చేయాలని చూస్తుందని, ఆ విషయాన్ని నిలదీస్తే తప్పా? అని ఆయన ప్రశ్నించారు. నాతో సహా ,వైసీపీ సీనియర్ నాయకులు, అందరి మీద కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడి రాజకీయాలు చేసేవాళ్లం కాదన్నారు. విద్యుత్ చార్జీలతోపాటు, ప్రజా వ్యతిరేక, పరిపాలనపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## మన సినిమా -ఫస్ట్‌రీల్ పుస్తకావిష్కరణ



'ఒక రచయిత పీహెచ్‌డీ గ్రంథం రాస్తే ఎలా ఉంటుందో.. 'మన సినిమా- ఫస్ట్‌రీల్' పుస్తకం అలా ఉంది. నా దృష్టిలో రెంటాల జయదేవ కాలమిస్ట్, జర్నలిస్ట్ మాత్రమేకాదు. అంతకు మించినవాడు. 'ఫస్ట్ రీల్'లో తెలుగు టాకీ తాలూకా కథ చెప్పాడు. ఇదొక నవల లాంటి పుస్తకం. సినిమాపై ప్రేమ ఉన్న వ్యక్తి పుస్తకం రాస్తే ఎంత ప్రామాణికంగా ఉంటుందో ఈ పుస్తక రచనతో జయదేవ నిరూపించారు. జయదేవ సినిమా రచయిత అయ్యేలోపు మరిన్ని పుస్తకాలు రాయాలని కోరుకుంటున్నా.' అని త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు.ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ రెంటాల జయదేవ పాతికేళ్ల సినీ పరిశోధనకు అక్షరరూపం 'మన సినిమా.. ఫస్ట్‌రీల్'. దక్షిణభారత సినిమా చరిత్రను సమగ్రంగా పాఠకులకు అందించిన గ్రంథం ఇది. ఎమెస్కో పబ్లికేషన్స్ ప్రచురించిన ఈ పుస్తకావిష్కరణ హైదరాబాద్‌లో జరిగింది.త్రివిక్రమ్ శ్రీనివాస్ పుస్తకాన్ని ఆవిష్కరించి, తొలి ప్రతిని ఐఆర్ఎస్ అధికారి కృష్ణ కౌండిన్యకు, మలి ప్రతిని సభాధ్యక్షత వహించిన ఎమెస్కో విజయ్‌కుమార్‌కు అందించారు.

## ఆ విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నా



దాదాపు 22ఏండ్లుగా సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా కెరీర్‌ను సాగిస్తున్నది అందాలభామ త్రిష. ఇప్పటికీ ఆమె చేతినిండా సినిమాలున్నాయి. అయితే.. ఆమె ఒక్కసారిగా సినిమాలకు బ్రేక్ ఇస్తున్నట్టు చెప్పి అందర్నీ షాక్‌కి గురిచేసింది. ఈ బ్రేక్‌కి బలమైన కారణమే ఉందని ఈ సందర్భంగా త్రిష తెలిపింది. తాను ఎంతో ప్రేమించే తన పెంపుడు కుక్క జోర్రో ఇటీవలే మరణించిందట. ఈ విషయం గురించి త్రిష చెబుతూ 'జోర్రో మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం.తను లేకపోతే ఇల్లు బోసి పోయింది. ఈ పరిస్థితుల్లో సినిమాలపై దృష్టి పెట్టలేను. అందుకే కొన్ని రోజులు షూటింగులకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా.' అని తెలిపింది. ఈ వార్త తో త్రిష అభిమానులు విచారం వ్యక్తం చేస్తున్నారు. త్రిష తన పెంపుడు కుక్కను ఎంత ప్రేమించిందో ఈ నిర్ణయాన్ని బట్టి చెప్పొచ్చని వారు అంటున్నారు. మరి నిర్మాతల పరిస్థితేంటో?

## ఏడేళ్ల తర్వాత స్పెషల్ సాంగ్‌తో వస్తున్న వెంకటేష్



**సం**క్రాంతికి వస్తున్నాం.. ప్రస్తుతం ఈ సినిమా విశేషాలు సోషల్‌మీడియాలో భారీగా వైరల్ అవుతూనే ఉన్నాయి. ముఖ్యంగా ఈ చిత్రం నుంచి విడుదలైన రెండు పాటలు భారీ హిట్ అందుకున్నాయి. త్వరలోనే మూడో సాంగ్‌ను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే, ఈ సాంగ్‌ను విక్టరీ వెంకటేష్ ఆలపించనున్నారు. సుమారు ఏడేళ్ల తర్వాత మళ్లీ ఆయన గాత్రం నుంచి ఒక పాట రానున్నడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూడో సాంగ్ విడుదల నేపథ్యంలో 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్ర యూనిట్ ఒక ఫన్నీ వీడియోను ప?ంచుకుంది. ఈ సాంగ్‌ను ఎవరితో పాడిద్దాం అని అనిల్ రావిపూడి చర్చిస్తుండగా సడెన్‌గా వెంకటేష్ ఎంట్రీ ఇచ్చేసి నేను పాడతా... నేను పాడతా... అంటూ పట్టుబట్టి మరీ ఈ పాటని ఆలపించినట్టు చిత్ర యూనిట్ ఒక వీడియో పంచుకుంది. అయితే, వెంకటేష్ ఇ?ప్పటికే 2017లో విడుదలైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా మూవీ 'గురు'లో ఆయన మొదటిసారిగా తన గాత్రంతో మెప్పించాడు. ఇప్పుడు మరోసారి సంక్రాంతి నేపథ్యంలో వచ్చే ఈ పాటని వెంకటేష్ ఆలపించనున్నాడు. త్వరలోనే ఈ పాటని విడుదల చేయనున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షీ చౌదరి, ఐశ్వర్యా రాజేశ్ హీరోయిన్లగా నటిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ స్టోరీగా ఈ సినిమా ఉంటుంది. ఈ సినిమాలో మాజీ పోలీస్ ఆఫీసర్‌గా వెంకటేశ్, ఆయన భార్య పాత్రలో ఐశ్వర్యా రాజేశ్ నటించారు. వెంకటేశ్ మాజీ ప్రేయసి పాత్రలో మీనాక్షీ చౌదరి కనిపిస్తారు. 'దిల్' రాజు సమర్పణలో శిరీష్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా 2025 జనవరి 14న రిలీజ్ కానుంది.



## తెలుగు తెరపై తమిళ మందారం

ఈ అమ్మాయి పేరు అతిథి శంకర్. ఈ అందాలబొమ్మది సామాన్యమైన నేపథ్యం కాదు. దక్షిణాది సినిమాను పానిండియా స్థాయికి తీసుకెళ్లిన గ్రేట్ డైరెక్టర్ శంకర్ ముద్దుల తనయే ఈ ముద్దుగుమ్మ. ఈమె మంచి గాయని కూడా. వరుణ్‌తేజ్ నటించిన 'గని' సినిమాలో ఓ పాట కూడా పాడింది. ఎంబీబీఎస్ చదివింది. అసలు విషయం ఏంటంటే.. ఈ చెన్నై చందమామ త్వరలో కథానాయికగా తెలుగుతెరపై అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. సినిమా పేరు 'వీర ధీర శూర'. బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ఇందులో కథానాయకులు. ఇది తమిళ చిత్రం 'గరుడన్'కి రీమేక్. విజయ్ కనకమేడల దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. అతిథి కూడా సెట్లోకి అడుగుపెట్టింది. ముగ్గురు స్నేహితుల కథగా ఈ సినిమా రూపొందుతున్నదని, స్నేహం, స్వార్థం, ప్రతీకారం నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని ఫిల్మ్ వర్గాల సమాచారం. ఈ సినిమాలో మరో కథానాయిక కూడా ఉందట. ఆమె పేరు త్వరలో ప్రకటిస్తారట.



## టచ్‌లో ఉండు..

యాంకర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ మాచిరాజు '30 రోజుల్లో ప్రేమించటం ఎలా?' సినిమాతో హీరోగా మారిన సంగతి తెలిసిందే. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ద్వితీయ చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. డుయో నితిన్, భరత్ ద్వయం దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తున్నారు. మాంక్స్%-% మంకీస్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సినిమా నుంచి క్రిస్మస్ సందర్భంగా 'టచ్‌లో ఉండు..' అంటూ సాగే ద్వితీయ పాటని రిలీజ్ చేశారు. %రధన్ ఈ మూవీకి సంగీతం అందించారు. టచ్‌లో ఉండు..' పాటకి చంద్రబోస్ సాహిత్యం అందించగా, లక్ష్మీ దాస, పి. రఘు పాడారు. "యునిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ప్రదీప్, చంద్రికా రవిలపై చిత్రీకరించిన 'టచ్‌లో ఉండు..' మాస్ సాంగ్ ఆకట్టుకుంటుంది" అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: ఎమ్ఎన్ బాలరెడ్డి.

## రాజుగారి పెళ్లి సందడి



ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి-మిస్టర్ పోలిశెట్టి చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్నారు హీరో నవీన్ పోలిశెట్టి. ఆయన సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై కొత్త దర్శకుడు మారి దర్శకత్వంలో 'అనగనగా ఒక రాజు' అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. గురువారం నవీన్ పోలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ని నిర్మాతలు విడుదల చేశారు. ఇందులో కథానాయకుడు పెళ్లికి సిద్ధమవుతున్నట్టు టీజర్‌లో చూపించారు.ఇందులో నవీన్ పోషించిన పాత్ర పేరు రాజు. 'రాజుగారి పెళ్లంటే ఎలా ఉండాలి?' అంటూ భోజనాల దగ్గర చమ్మక్ చంద్ర చేసిన హడావుడి నవ్వులు పూయించింది. అనంత్ అంబానీ వివాహానికి హాజరైన హాలీవుడ్ ప్రముఖుల నంబర్లకోసం, నవీన్ ఏకంగా ముఖేష్ అంబానీకి ఫోన్ చేసి మాట్లాడినట్టు చూపించడం ఈ టీజర్‌లో కడుపుబ్బ నవ్విస్తుంది.ఈ టీజర్‌లో ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్ హైలైట్. ఈ షూట్‌లో వధువుగా మీనాక్షి చౌదరి కనిపించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.